తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
24 నవంబర్ 2025
పేజీలు : 10

# మహిళల అభివృద్ధికి కృషి

- డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాలు
- మహిళా సంఘాలకు రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ
- 18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23( జనం సాక్షి)**
మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1990లో మొదలైన మహిళా సంఘాల గ్రూపులు కాల క్రమంలో 2004, 2014 మధ్య పావల వడ్డీ లేని రుణాలు అందించింది,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వడ్డీ లేని రుణాలు అందించడం జరుగు తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్ర మాలను చేపట్టిందన్నారు. డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుం దన్నారు. సోలార్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బస్సుల కొనుగోలు వంటి పలు వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా వేలాది మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ల కంటే శ్రేష్ఠం. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి దామో దర్ రాజనర్సింహ అన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలి పారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగు పడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయి అని దామోదర్ రాజ నర్సింహ అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్స రాలు పైబడిన మహిళలం దరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు మిగతా 3లో..

# వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి..

- రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంఎన్ఆర్ ఆసుపత్రికి..
- చికిత్స పొందుతూ మృతి..
- మృతుడు 20 ఏండ్లుగా ఎంఎన్ఆర్ సంస్థలోనే ఉద్యోగి..
- సరైన చికిత్స అందించక ప్రాణాలు తీశారని బాధిత బంధువుల ఆరోపణ..
- న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తరలించమంటూ ఆందోళన..
- ఆసుపత్రి చుట్టూ భారీ పోలీస్ భద్రత..

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 23 (జనం సాక్షి)**



ఏంఎన్ఆర్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలయ్యింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం తాను పనిచేస్తున్న ఎంఎన్ఆర్ ఆసుపత్రిలోనే చేరి ప్రాణాలు కోల్పోయాడు ఒక ఉద్యోగి. డాక్టర్లు సరైన సమయంలో వైద్యం అందించడంలో నిర్లక్ష్యం మూలంగానే ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ బాధిత బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన దిగారు. బాధిత బంధువులు వెల్లడించిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన కాశెట్టి సంతోష్ కుమార్ (44) గత 20 ఏండ్లుగా ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ నెల 20 గురువారం సాయంత్రం తన విధులు నిర్వహించుకుని తిరిగి ఇంటికి వెళుండగా ఇస్మాయిల్ ఖాన్ పేట దాటిన తర్వాత హత్నూర పోలీస్ స్టేషన్ లిమిట్ లో సంతోష్ బైక్‌ను దౌల్తాబాద్ వైపు నుంచి మద్యం మత్తులో అతివేగంగా బైక్ నడుపుతూ ఎదురుగా వచ్చి డీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సంతోష్ నుదుటి పైన గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తీసుకుని తాను విధులు నిర్వర్తిస్తున్న ఎం ఎన్ ఆర్ ఆసుపత్రిలో చేరాడు. అయితే అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం ప్రాణాలు వదిలాడు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో సరైన చికిత్స అందకపో వడంతోనే స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చేరినా సంతోష్ మరణించాడని మిగతా 3లో..



## అసువుల కుంటపై
# కబ్జాదారుల కన్ను..

**తూప్రాన్ నవంబర్ 23 (జనం సాక్షి):**
అధికారుల, మెతకవైఖరి వల్ల తూప్రాన్ పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్ర మణకు గురవుతున్నాయి. రియల్ వెంచర్ రోడ్లకోసం కుంట కట్టలను తవ్వేసి కట్టలను చెరిపేస్తున్నా ఇక్కడ పట్టించుకునే వారు కరువయ్యారు. అధికారపార్టీ నాయకుల అండదండలతో కుంట కట్టలు మాయమవుతున్న అధికారి పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. తూప్రాన్ పట్టణంలో మెయిన్ రోడ్డు దగ్గర.. ఆర్డీవో ఆఫీసుకు కూతవేటు దూరంలో ఉన్న అవుసుల కుంట స్థలాన్ని అన్ని వైపుల నుంచి కబ్జా చేసేశారు. ఇపుడు కుంట కట్టపై కన్నేశారు. యదేచ్ఛగా కట్టను తవ్వి ఆ మట్టితో కట్ట కింది భాగం ప్లాట్లలో రోడ్లేస్తున్నారు. పగటిపూటనే దర్జాగా కట్టను తవ్వి మట్టిని తీసుకు పోతుంటే ఇక్కడున్న రెవెన్యూ అధికారులు కండ్లు మూసుకొని మౌనం దాల్చారని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడవల సిన అధికారులు కట్టను తవ్వేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదు. అధికార పార్టీ నేతలకు భయపడి వారు ఏం చేసినా ఊరుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు అలాగే ప్రేక్షక పాత్ర వహిస్తే కుంట కట్ట నేల మట్టమై కట్ట స్థలంలో రోడ్డు ప్రత్యక్షమవు తుంది. మిగతా10లో

# మహిళలు ఆర్థికంగా బలో పేతం కావాలి



- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- మహిళలు చదువులో రాణించాలి
- అనవసర ఖర్చులు తగ్గించుకొని కోటీశ్వరులు కావాలి

3



## వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**చిన్న శంకరంపేట నవంబర్23 (జనం సాక్షి)**
చిన్న శంకరం పేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియను కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గ్రామపంచాయతీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను ప్రారంభించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీ ఓ గిరిజారని, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్, మోహన్ నాయక్, పోగుల రాజు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై మనసుపెట్టి మరమ్మతులు చేపట్టిన దాత



**కృష్ణ,నవంబర్ 23 (జనం సాక్షి):** మండలం మురహారి దొడ్డి గ్రామంలో సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చేస్తున్న గ్రామదాత దుకునంబాబు తన సొంత నిధులతో, రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. గ్రామ రహ దారి దెబ్బతినడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన దుకునాం బాబు, ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకపోయినా గ్రామాభివృద్ధి కోసం స్వయంగా ముందుకు వచ్చారు.గ్రామ అభివృద్ధికి తన వ్యక్తిగత నిధుల ను విని యోగిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకున్న ఈ పదకాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు. దుకునం బాబు సేవాభావం గ్రామంలో ప్రశంసల పూనకం రేపుతోంది గ్రామ ప్రజలు అభినందనలు. గ్రామాభివృద్ధికి నిజమైన సేవ ఇదే కృతజ్ఞతలు. గ్రామస్తులు తెలిపారు.

## రణభేరికి తరలిన మాల మహానాడు నాయకులు

**మాగనూర్ నవంబర్ 23:(జనం సాక్షి)**
హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియం లో మాల మహానాడు తలపెట్టిన మాలల రణబేరి సభకు మాగనూర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సగరం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సగరం రమేష్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల్లో వెనుకబాటుకు గురైన కుటుంబాల విద్య, ఉద్యోగాల అవకాశాలను కల్పించేందుకై సరైన ఏంపరికల్ డేటా తీసుకొని వెనుక బాటు కులాలను గుర్తించి వెనుక బాటుకు గురైన కులాలకు నాయ్యం చేయాలనీ గౌరవ సుప్రీంకోర్ట్ సూచిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనలు ఏం పాటించకుండా హడావుడి చేస్తూ వెనుకబడిన కులాలకు అన్యాయం చేయడం సరైన పద్దతి కాదని, సుప్రీంకోర్టు సూచనల మేరకు ముందుకెళ్లన్నారు, ఈ మాలల రణబేరి సభకు మండల కేంద్రంలోని నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**సదాశివపేట నవంబర్23 (జనం సాక్షి)**
మండల పరిధి కంబాలపల్లి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల మంత్రోచ్చారణ వేదమంత్రాలు మధ్య ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ మాట్లాడుతూ స్థానిక ప్రాంత ప్రజల అభ్యున్నతితోపాటు, నియోజకవర్గ శాంతి, శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, నాయకులు వంగపల్లి మల్లేశం, చీమల దరి సుభాష్, గొల్ల కృష్ణ, భుజాంగం శ్రీశైలం, అరవింద్, ప్రవీణ్, జగదీష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



## మంగలి లక్ష్మణ్ గారి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్న శంకరంపేట నవంబర్ 23 (జనం సాక్షి)**
మండల ఉపాధ్యక్షులు మంగలి లక్ష్మణ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. కావున జాతీయ మానవ హక్కుల కమిటీ చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్ మండల ప్రధాన కార్యదర్శి పుట్టి



అనిల్ కుమార్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి మంగలి లక్ష్మణ్ కుటుం బానికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చిన్న శంకరం పేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్ మాట్లాడుతూ మంగలి లక్ష్మణ్ మాతోపాటు పలు కార్యక్రమాలలో పాల్గొంటూ ఉత్సాహంగా పనిచేశారు, కల్మషం ఎరుగని మంచి మనసుతో ఆప్యాయత అనురాగాలు కలిగిన గొప్ప వ్యక్తి, మీరు భౌతికంగా మా నుండి దూరమైన మీ మధుర స్మృతులు మా మదిలో సదా పదిలమయ్యాయి. అని నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జాతీయ మానవ హక్కుల కమిటీ చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్, మండల ప్రధాన కార్యదర్శి పుట్టి అనిల్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట నవంబర్23(జనం సాక్షి)**



8వ వార్డ్ హనుమాన్ నగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో మార్గ మధ్యలో బాపుజ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం లో చదువుతున్న నారాయణ ఖేడ్ కు చెందిన చెన్న లక్ష్మీ 7వ తరగతి సెలవులు వచ్చిన తర్వాత తిరిగి స్కూల్ కు వెళ్ళను అని మొరాయిస్తున బాలికను బుజ్జగించి నీకు స్టడీ చైర్, ప్యాడ్ పరుపు తలగడ దుప్పట్లు రెండు బెడ్ షీట్,లు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, శరత్ చంద్ర, వాజిద్ కలిసి విద్యార్థిని లక్ష్మికి ఇవ్వడం జరిగింది.



## పేటలో ఆర్‌ఎస్‌ఎస్ జన జాగరణ అభియాన్ ప్రారంభం

**నారాయణపేట నవంబర్ 23(జనం సాక్షి):**
వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజంలో దేశభక్తి ని పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జన జాగరణ అభియాన్‌ను ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఆర్వర్యంలో ప్రారంబిం చారు.ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది సంవత్సర ఉత్సవాల లో భాగంగా నారాయణ పేట లో స్వయం సేవకులతో కలిసి జన జాగరణఅభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. నారాయణపేట నగరం లో మహం కాళి బస్తిలోని, ప్రతి ఉప బస్తీలో, ప్రతీ హిందూ కుటుంబాన్ని కలిసి సంఘం చేస్తున్న పనిని, సంఘ లక్ష్యా న్ని తెలియజేయుటకు ఒక కరపత్రం,భరతమాత స్టిక్కర్, ఒక పుస్తకంఇంటింటికి అందజేశారు. మహాకాళి బస్తీలో ఉన్న సంఘ కార్యకర్తలు, వివిధ క్షేత్ర బాధ్యత గలవారు పాల్గొని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయుటకు ఇలాంటి జన



జాగరణ కార్యక్ర మం చేస్తున్నామని తెలియజే శారు.సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఆర్ఎస్ ఎస్ పంచ పరివర్తన పేరుతో సామాజిక సమరసత, కుటుం బ ప్రభోధన్, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ భావన, పౌర విధులు అనే ఐదు విషయాలను ప్రతి ఒక్కరూ పాటించాలనే సంకల్పంతో దేశం మొత్తంజన జాగరణ అభియాన్ యోజన చేయడం జరిగిందనితెలిపారు. ఈ కార్య క్రమంలోజిల్లా కార్యవాహ మేడం ప్రభాకర్ , నగర కార్య వాహ చంద్రకాంత్, బాలము రళి ,కందికొండ రఘు,జుట్టు శ్రీనివాస్, కోన సాయిస్వయం సేవకులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- మహిళలు చదువులో రాణించాలి
- అనవసర ఖర్చులు తగ్గించుకొని కోటీశ్వరులు కావాలి



**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం క్రికెట్ క్రీడా మైదానంలో వీపనగండ్ల చిన్నంబావి పాన్గల్ మండలాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ చేపడుతున్నామని అన్నారు.వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలంలో మంత్రి చేతుల మీదుగా చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు.

500 రూపాయలకు సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని వాటిని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి త్వరలోనే అర్హులందరికీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళ లకు ఆర్టీసీలు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని దీనివల్ల మహిళలు తమ బంధువుల ఇళ్లకు వెళ్లడం, దైవదర్శనాలు, పర్యాటక ప్రాంతాలు తిరిగి రావచ్చని దానివల్ల మహిళలు ప్రపంచంలోని అనేక కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాయితీ రుణాలు, వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, మహిళా క్యాంటీన్ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందన్నారు. ప్రభుత్వము తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉచితాలు ఇస్తున్నా ఇప్పటికీ అనేక కుటుంబాలు ధనవంతులు కాకపోవడానికి ప్రధాన కారణాలను ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. ఆర్థిక స్తోమత లేకున్నా లక్షలు ఖర్చు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం,సరైన శారీరక శ్రమ,వ్యాయామం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేస్తుండటం, పుట్టు చీర, పుట్టు పంచె ఫంక్షన్ లు అని పోటాపోటీగా లక్షల్లో ఖర్చు చేస్తూ ఎంత సంపాదించిన, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చిన అప్పుల పాలవుతున్నారని వివరించారు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తారని, పోటీ పరీక్షల్లో రాణించలేని, పరిజ్ఞానం ఉన్న వాళ్ళు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తారు అని అన్నారు. పిల్లలను ఉత్తమ ఉపాధ్యాయుల వద్ద పాఠాలు నేర్చుకునేందుకు పంపకుండా నాణ్యతలేని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి లక్షల్లో ఖర్చు పెట్టి అప్పుల పాలవడం ఎంతవరకు సమంజసమని మహిళలను ప్రశ్నించారు. ఇప్పటికైన మహిళలు విజ్ఞతతో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన నిర్వహిస్తున్నామని, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రతి రోజు ఇంటిల్లిపాది కనీస వ్యాయామాలు చేయడం,అనవసర ఆర్భాటాలు, ఖర్చులు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి కోటీశ్వరులు కావాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదరపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ సారి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బాగుపడాలని ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ సహకారం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తే కుటుంబం బాగు చేస్తుందని మహిళలకే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రాయితీ రుణాలు తదితర అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి. ఆర్.డి.ఓ సరోజ,వీపనగండ్ల, చిన్నంబావి,పాన్గల్ మండలాల తహసిల్దార్లు,ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు,మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళల అభివృద్ధికి కృషి

మంత్రి తెలిపారు. సందర్భంగా టిజిఐసి చైర్మన్ మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు అడిషనల్ డిఆర్డిఓ సూర్యారావు, జిల్లామహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి..

బాధిత బంధువులు, మిత్రులు ఎం ఎన్ ఆర్ ఆస్పత్రి ముందు ఆందోళన చేశారు. మృతుడు సంతోష్ తో పాటు ఆయన భార్య సంగీత సైతం ఎంఎన్ఆర్ సంస్థలో పదేండ్ల పాటు ఉద్యోగం చేసిందని బాధిత కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకో వాలని డిమాండ్ చేశారు. తాను పనిచేస్తున్న ఆసుపత్రిలో తనకు సరైన వైద్యం అందిస్తారని నమ్మి వస్తే వైద్యులు సకాలంలో సరైన వైద్యం అందించక నిండు ప్రాణాలను బలికొందని ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని భీష్మించుకుకూర్చున్నారు. రాత్రి నుంచి బాధిత బంధువులు న్యాయం నిరసన తెలుపుతున్న ఎంఎన్ఆర్ యాజమాన్యం స్పందించడం లేదని తెలుస్తుంది. తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకొని బలవంతంగా మృతదేహాన్ని తరలించాలని అదేశాలు ఇస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతు న్నారు. యాజమాన్యం శనివారం రాత్రి స్పందించి ఆదివారం ఉదయం మాట్లాడిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆదివారం ఉదయాన్నే భారీగా పోలీసులను మోహరించారని బాధ్యత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే సంతోష్ ప్రాణాలు కోల్పోయాడని ఈ విషయంలో రాజకీయ పార్టీల నేతలు, అధికారులు కలగజేసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అయితే ఎమ్మెన్నార్కులు భారీగా మోహరించిన పోలీసులు మీడియాను లోపలికి వెళ్లకుండా ఆంక్షలు విధిస్తున్నారు.

## మానవత్వానికి మారుపేరు సాయిబాబా

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 23(జనం సాక్షి):**
మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచా రని ఆయన సేవలను ఎల్లప్పుడూస్మరించుకోవాలని నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు.సత్య సాయిబాబా జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో అధికారికంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో శ్రీధర్, డి వై ఎస్ ఓ వెంకటేష్ ,శివరాజ్, విజయ్ కుమార్ కనిగిరి, మాజీ కౌన్సిలర్ మారుతీ తదితరులు పాల్గొన్నారు.



## నేటి 4 కే రన్‌ను విజయవంతం చేయండి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి

**నారాయణపేట నవంబర్ 23 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ నెల 24న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సర్దార్ ఏ150 యూనిటీ ఫర్ 4కె రన్‌లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూర్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉదయం9.30 గంటలకు పట్టణంలోని బారం బావి దగ్గర నుండి ప్రారంభం అయ్యి సత్యన్నారాయణ చౌక్ మీదుగా స్టేడియం గ్రౌండ్‌లో ముగుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా పాలమూరు ఎంపి.డికె.అరుణ, జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ ,జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ పాల్గొంటారనీ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం, పాఠశాల కళాశాల విద్యార్థులు జిల్లా లోని యువకులు మేధావులు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## ఇందిరమ్మ చీరల పంపిణి



**రాజోలి, నవంబర్ 23 (జనంసాక్షి)** :రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో ఆదివారం మహిళ సంఘం సభ్యులకు ఇందిరమ్మ చీరలు వివోఏ చిన్న హనుమంతు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్న హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించిం దన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు నేరుగా వారి ఇంటికే వెళ్లి చీరలు అందిస్తామన్నారు. మహిళకు చీర ఇవ్వడంతో పాటు ఆమె వివరాలు, ఫోటో నమోదు చేసి, పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఎం. దేవదాసు, గోపాల్ రెడ్డి, దేవదాసు, ప్రభాకర్, గిడ్డన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు



**నారాయణపేట నవంబర్ (జనం సాక్షి):**
మక్తల్ మండలం, పారేవుల గ్రామంలోని శ్రీ సత్యసాయి మందిరంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబా చిత్రపటానికి సత్యసాయి సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రసాద వితరణ చేశారు. అంతకు ముందు బాబా పై భజనలు చేశారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సత్యసాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, బహ్మానందం, లక్ష్మణ్, నాగరాజు, రఘు, అంజనేయులు, జానకిరాములు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నమోదు

**అచ్చంపేట, నవంబర్ 23 జనం సాక్షి :** పట్టణంలో 17 ఏళ్ల బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో 28 ఏళ్ల యువకుడి పై పోక్సో చట్టంతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీపీఐ నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 23 :** సీపీఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి వివాహం చేర్యాల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆది సాయన్న, అందే అశోక్, ఎడల వనేశ్, జేరిపోతుల జనార్దన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గూడ పద్మ, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, పాతూరి ప్రశాంత్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 2 సంవత్సరాలుగా బకాయిలు నిలిచిపోయి

**- రిటైర్డ్ ఉద్యోగుల జీవితం అస్తవ్యస్తం**

**హుస్నాబాద్, నవంబర్ 23, జనం సాక్షి :**



పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రెండు సంవత్సరాలుగా విడుదల కాకపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన వివిధ కమిషన్లు, పిఆర్సీ అరియెర్స్ ఇప్పటికీ అందకపోవడంతో వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లల పెండ్లిళ్లు, ఆరోగ్య సమస్యలు, గృహ నిర్మాణాలు వంటి అత్యవసర అవసరాల కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ, కొంతమంది బ్యాంకు ఈఎంఐలు కూడా చెల్లించలేక మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో చాలామంది కుటుంబాలు తీవ్ర సంక్షోభంలో జీవిస్తున్నాయి. రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావాల్సిన న్యాయమైన బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంత్రికి మనవి చేశారు.

## సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డిని కలిసిన నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 23 :** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నియామకమైన ఆంక్ష రెడ్డిని చేర్యాల ప్రాంతానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి కొమురవెల్లి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మరింత సేవ చేసి పార్టీని జిల్లాలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆమెను కలిసిన వారిలో సీరియల్ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ సొంటె విక్రమ్, పట్టణ నాయకుడు తుమ్మలపల్లి సంతోష్, ఉన్నారు.



# నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్ టౌన్**
**నవంబర్ 23 23(జనం సాక్షి):**
జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ ను ఆదివారం ఆయన నివాసంలో పలువురు ఘనంగా సన్మానం చేశారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, బండి మల్లేష్.. ఏర్పుల నాగరాజు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో నూతన డీసీసీ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, బెనహర్, మధుసూదన్ రెడ్డి, గట్టు వెంకటరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ బ్యాంక్

**గద్వాల టౌన్ నవంబర్ 23 జనంసాక్షి**
జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ బ్యాంక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్దొడ్డి వెంకటరాములు, కురువపల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నడిగడ్డ అల్లంపూర్ ముద్దుబిడ్డ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అధికారిగా స్వేరోస్ వ్యవస్థాపకుడిగా రాజకీయ నాయకుడిగా రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగారని అని అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ తరఫున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానుల తరఫున రక్తదాన శిబిరం నిర్వహిస్తుండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సాయంకాలం గ్రూప్ వన్ గ్రూప్ టూలో విజయం సాధించిన వారికి ఘనంగా సన్మాన కార్యక్ర మం ఉంటుందని అన్నారు. వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చిన స్వేరోస్ నెట్వర్క్ సభ్యులకు కార్యనిర్వాకులకు దివ్య జ్యోతి సేవ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్వేరో జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సభ్యులు కర్ణాకర్ స్వేరో, అంజి స్వేరో, వేమన స్వేరో, బండారి సునంద్ స్వేరో, శీను స్వేరో, యునస్, రవి చందర్, చింతరేవుల మునిమోర్యస్వేరో, గోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**మల్దకల్ నవంబర్ 23 (జనంసాక్షి)**
మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం లో ఆదివారం గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల యొక్క మహిళల రిజర్వేషన్లను ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో లక్కీ డిప్ పద్ధతి ప్రకారం గ్రామ పంచాయతీల వార్డుల ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళా రిజర్వేషన్లను లక్కీ డి పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. మండలంలో 25 గ్రామ పంచాయతీలకు 242 వార్డులు గానుఈ వార్డులలో లక్కిడిప్ పద్ధతి ప్రకారం 106 మహిళా రిజర్వేషన్లు కాగా 53 ఆన్ రిజర్వ్ (జనరల్), బీసీ 33, ఎస్సీ 15, ఎస్టీ 6 కేటగిరీలుగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు ఎంపీడీవో



ఆంజనేయరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, టైపిస్టు రెహమాన్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ కొత్త డ్రామా

**ఏర్పుల మహేష్**



**కొమురవెల్లి నవంబర్ 23, జనం సాక్షి :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లుగా గుర్తురాని మహిళలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళ గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ ఓట్ల కోసం చీరల పంపిణీ చేపట్టిందని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకు గాను చీరల పంపిణీ చేపట్టిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే అని మరోమారు మహిళలను మోసం చేసి కుట్ర చేస్తుందని తెలిపారు. మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, బాలిక విద్యార్థులకు స్కూటీ లు అంటూ ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ మరోసారి స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని మభ్యపెట్టి మళ్లీ మహిళలను మోసం చేస్తున్నారని, అన్ని వర్గాల మహిళలకు చీరల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు రానున్న పంచాయతీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఘనంగా సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

- శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ప్రత్యేక పూజలు,
- ఘనంగా సన్మానం

**నాగర్ కర్నూల్, నవంబర్ 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు తెల్లవారుజామున పట్టణంలో మహానగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి విశేష ద్రవ్యాలతో సామూహిక అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక సాయి భజనలు చేశారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ మాట్లాడుతూ, బాబా వారి శతజయంతి ఉత్సవాలలో సేవా కార్యక్రమాల విశిష్టతను తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సత్యసాయి అన్నప్రసాద హాల్ లో బాబా వారికి హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి, సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న అన్న ప్రసాద కార్యక్రమాన్ని అన్నం పంపిణీ చేస్తూ రాజేష్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగి సహాయకులు, పట్టణ వాసులు 1500 మంది పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆస్పత్రిలో రోగులకు వస్త్రాలు మరియు రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కుచ్చుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీం మురళి, ప్రధాన కార్యదర్శి ఏలిమే ఈశ్వరయ్యులు ఘనంగా శాలువలతో సన్మానించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్







రమణారావు, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు. సాయంత్రం సాయి బాబా మందిరంలో వేదమును పటిస్తూ బాబా జన్మదిన కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రత్యేకంగా సాయి భజనలు సామూహికంగా చేశారు. బాల వికాస్ విద్యార్థులచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. బాబ వేషధారణలతో కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రసాద పంపిణీ చేశారు. ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ, పలు విభాగాల కన్వీనర్లు స్వామి వారికి ప్రత్యేకంగా మహా మంగళ హారతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సంస్థ విభాగాల కన్వీనర్లు, సభ్యులు, భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మిల్లర్ల దోపిడీపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి**

**హుస్నాబాద్, నవంబర్ 23, జనం సాక్షి:** హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల ద్వారా ధాన్యం ఇచ్చిన రైతులను మిల్లర్లు "తాలు", "నూకలు" పేరుతో ఇబ్బంది పెట్టడంపై జిల్లా కలెక్టర్, పౌరసరఫరా శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులకు భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. రైతులు ప్రభుత్వ మద్దతు ధరపై నమ్మకంతో ధాన్యం ఐకెపి-సొసైటీ కేంద్రాలకు తరలించగా, అక్కడి అధికారులు తేమను పరిశీలించి సరైన బరువుతోనే కాంట్రా జారీ చేస్తున్నారు. రైతుల ధాన్యాన్ని మిల్లర్లకు తరలించిన తర్వాత ఆ ధాన్యంపై పూర్తి బాధ్యత ఐకెపి, సొసైటీ మరియు వ్యవసాయ శాఖాధికారులదేనని రైతులు నమ్ముతున్నారు. 40.700 కిలోలు తగ్గాల్సిన చోట 41.30 కిలోలు తగ్గించినా కూడా రైతులు సహించగా, మిల్లర్ల వద్దకు వెళ్లిన తర్వాత "నూకలు" పేరుతో ట్రాక్టర్లను ఆపడం, అదనపు తగ్గింపులు విధించడం జరుగుతోందని ఆరోపించారు. ఈ సందర్భంలో రైతులపై మిల్లర్ల దోపిడీ జరుగుతున్నా, బాధ్యత వహించాల్సిన ఐకెపి-సొసైటీ అధికారులు, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశాలతో ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ, హుస్నాబాద్ ప్రాంతంలో ఈ కమిటీ పూర్తిగా వైఫల్యానికి గురైందని ఆయన పేర్కొన్నారు. అక్కన్నపేట గొల్లకుంట రైతుతో పాటు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల రైతుల ట్రాక్టర్లను బాయిలర్ మిల్లుల వద్ద "నూకలు" పేరుతో ఆపడం తీవ్ర అన్యాయం అని చెప్పారు. దీనిపై పరిశీలించాల్సిన పరీక్షా అధికారులు, ఐకెపి-సొసైటీ అధికారులు ఎక్కడున్నారో ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసి, తహసీల్దార్లు, ఆర్డీవోలు వెంటనే స్పందించి మిల్లర్ల దోపిడీపై పూర్తి స్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులు కొనసాగితే ఐకెపి కేంద్రాలు, సొసైటీ కేంద్రాలు లేదా ఆర్డీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# డీసీసీ అధ్యక్షుడు డా. వంశీ కృష్ణకు ఘన సన్మానం



**వెల్దండ నవంబర్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన జిల్లా కమిటీ అధ్యక్షులలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మూడోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ.. నన్ను విశ్వసించి ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హై కమాండ్ కు, నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తాన ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, బుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం చేర్యాల పట్టణ కమిటీ ఎన్నిక

**చేర్యాల(జనంసాక్షి)నవంబర్ 23 :** పద్మశాలి సంఘం చేర్యాల పట్టణ కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కొక్కుల సురేందర్, పాము బాల నర్సయ్య, కోశాధికారిగా మలిపెద్ది వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతన కమిటీని సంఘం పెద్దలు వీరబత్తిని సత్య నారాయణ, ఆడెపు వెంకయ్య, గోనె హరి, కూరపాటి మధు, కుల సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అభినదించారు.

# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు



**జడ్చర్ల, నవంబర్ 23 (జనంసాక్షి):** స్వేరోస్ వ్యవస్థాపకులు, మాజీ గురుకులాల కార్యదర్శి, మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 58వ జన్మదిన వేడుకలను నియోజకవర్గ స్వేరోస్ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచుకున్నారు. అనంతరం స్వేరోస్ జిల్లా అధ్యక్షులు లీడర్ శ్రీను మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రనిల్ చందర్, శ్రీకాంత్, కరాటే శ్రీను, స్వేరోస్ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి నాగరాజు, మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు అబిధర్మ, స్పోక్ పర్సన్ విష్ణు, ఉపాధ్యక్షులు తరుణ్, శ్రీకాంత్, కురుమూర్తి, చందు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ ఝురాసంగం మండల కార్యవర్గం ఏకగ్రీవం

**అధ్యక్ష కార్యదర్శులుగా మోహన్, స్వరూప రాణి**





**ఝురాసంగం, నవంబర్23 (జనం సాక్షి):** జహీరాబాద్‌లో శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) డివిజన్ ముఖ్య కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేశారు. తపస్ జిల్లా ఎన్నికల అధికారి పెంటారెడ్డి ఆధ్వర్యంలో తపస్ ఝురాసంగం మండల అధ్యక్షులుగా టి.మోహన్, ప్రధాన కార్యదర్శిగా కె.స్వరూపరాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప, సురేష్, కృష్ణ, బాల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 23 (జనం సాక్షి):** 24-11-2025 కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఎన్నికల అవగాహన సదస్సులలో అధికారులు పాల్గొంటున్న కారణంగా ఆయా శాఖల అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రజలందరూ 24-11-2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

## "తపస్" ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం

**- అధ్యక్షుడిగా సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాము**





**న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండల తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తపస్ ఉపాధ్యాయ సంఘం శ్రేణులు సమావేశమయ్యారు. జిల్లా ఎన్నికల అధికారి పెంటారెడ్డి అధ్యక్షతన.. న్యాల్ కల్ మండల తపస్ అధ్యక్షుడిగా పీ.సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కే.రాములను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతుగా నిరంతరం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తుక్కప్ప, సంఘం శ్రేణులు కృష్ణ, సంజీవ్ కుమార్, బాలకృష్ణ, నరేందర్, శ్రీకాంత్, విజయ్ కుమార్, రాజునాయక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ప్రచార రథం ప్రారంభం

**మల్దకల్ నవంబర్ 23 (జనంసాక్షి)**
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆది మద్యాంతరహితుడు ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని ఆదివారం దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి జెండా ఊపి ప్రచార రథంప్రారంభించారు. ఈనెల 25 నుండి వచ్చే నెల 6 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రచార రథం ద్వారా గద్వాల,వనపర్తి, నారాయణపేట,కర్నూల్ తదితర ప్రాంతాలలో భక్తులకు బ్రహ్మోత్సవాల కరపత్రాలు, గోడపత్రికలను అందజేసి ప్రచారం కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సీతారాంరెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,బాబురావు, చంద్రశేఖర రావు,వీరారెడ్డి,వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.



# అవుసుల కుంటపై కబ్జాదారుల కన్ను



అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమా ర్కులు రెచ్చిపోతున్నారు. కుంట శిఖం భూమి కబ్జాలతో మాయమైంది. శిఖం స్థలాల్లో అక్రమ కట్టడాలు యదేచ్ఛగా జరుగుతుంటే మున్సిపల్ అధికారులు ఆపలేకపోతున్నారు. కట్ట కింది భాగంలో ఉన్న ప్లాట్లకు రోడ్డు కోసం కుంట కట్టను తవ్వేస్తుంటే చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల పాత్ర కూడా ఉందేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి. గతంలో ఇదే కట్టను తవ్వితే అప్పటి తహసిల్దార్ గట్టి చర్యలు చేపట్టారు. తవ్విన చోట మళ్లీ మట్టి పోయించి కట్టను కాపాడారు. ఇపుడున్న అధికారులు మాత్రం పోనీలే, కానీలే అనే దోరణిలో ఉన్నారు. ఇదే కట్టపైన ఎంచక్కా భవనాలు నిర్మితమైనా పట్టింపు లేదు. శిఖం భూమి కబ్జా అయినా ఎవరికీ పట్టింపు లేకుండా పోయింది. తూప్రాన్ డివిజన్ కేంద్రంలోనే పెద్ద సార్లు ఉన్న చోటనే ఇలా ప్రభుత్వ స్థలాలకు, కుంట శిఖం భూములు, మట్టి రక్షణ లేదంటే.. ఇక గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాల పరిస్థితి ఎలావుంటుందో అర్థం చేసు కోవచ్చు. తక్షణమే కుంట కట్ట తవ్వకాలను ఆపేసీ, మట్టి తరలింపు దారులు, అక్రమార్కులపై గట్టి చర్యలు తీసుకొని కుంట కట్ట ఆనవాళ్లను కాపాడాలని తూప్రాన్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సత్య సాయి బాబా శతజయంతి నిర్వహణ

**హుస్నాబాద్, నవంబర్ 23, జనం సాక్షి :**
మానవసేవయే మాధవసేవ అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి, సామాన్యులకు ఉచిత విద్య, ఆధునిక వైద్యం, త్రాగునీరు అందించి ప్రపంచానికి భారతీయ ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలిచిన మహానుభావుడు సత్య సాయి బాబా అని హుస్నాబాద్ న్యాయమూర్తి బీ. రేవతి పేర్కొన్నారు. స్వామివారి చిత్రపటానికి పూలమాల వేశారు, జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం సత్య సాయి శతవర్ష జన్మదిన వేడుకలను ఆమె ప్రారంభించారు. హుస్నాబాద్ సత్య సాయి సమితి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లను, పేదలకు చీరలు మరియు దుప్పట్లు అందజేశారు. హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ, సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని పేదలకు వస్త్రదానం చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ, హుస్నాబాద్‌లో సత్య సాయి మందిరం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సమితి సభ్యులను, మురికి సంధ్యవల్లిని అభినందించారు.



ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, సమితి కన్వీనర్ కొత్తపల్లి రవీందర్, రామిని వైకుంఠం, డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ మురికి మురళి కృష్ణ, అయిత కైలాసం, కొత్తపల్లి దేవేందర్, కన్నోజు రామకృష్ణ, వాలా సుధాకర్ రావు, జిల్లా వనజ శ్రీనివాస్, దొడ్డి లక్ష్మి, మాశేటి రాణి, కాపర్తి జయ, చంద్రకళ, చిదురాల నాగరాణి సదానందం, ఉమాదేవి, గడ్డం లక్ష్మి, రొడ్డ విజయ కుమార్, పుదారి లక్ష్మి, వనజ, తెలు రేణుక సంపత్, గౌరీశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 మంది పేదలకు వస్త్రదానం మరియు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఉదయం సమితి సభ్యులు ప్రభాత నగరసంకీర్తన, మహారాజ నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.

## మైక్రో ఫైనాన్స్ వేధింపులకు చెరువులో పడి మహిళ మృతి

**తూప్రాన్ నవంబర్ 23(జనం సాక్షి):**



ఆర్థిక ఇబ్బందులతో ఇన్స్టాల్మెంట్ కట్టకపోవడంతో తూప్రాన్‌లో మైక్రో ఫైనాన్స్, బంధన్ బ్యాంకు, ఫైవ్ స్టార్ బ్యాంకు ఏజెంట్లు వేధింపులకు గురి చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై మహిళ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్‌లో చోటుచేసుకుంది. భర్త కుటుంబీకులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రా న్‌కు చెందిన ఎన్నెల్లి కృష్ణ ఇల్లు నిర్మాణానికి మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ మైక్రో ఫైనాన్స్ లో నాలుగు లక్షలు క్రిష్ బ్యాంక్ లు 70000 రూపాయలు రుణం తీసుకున్నానని భర్త కృష్ణ తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం రెండు ప్రయివేటు బ్యాంకుల్లో లోన్ తీసుకున్న ఎంద్రల్లి వరలక్ష్మి మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ అనే మైక్రో ఫైనాన్స్ నుంచి 4 లక్షలు, క్రిష్ బ్యాంక్ నుంచి 70 వేల అప్పు తీసుకున్న ఎ%శీ%ద్రల్లి వరలక్ష్మి క్రిష్ బ్యాంకులో 20 వేల రూపాయలు బకాయి ఉండటంతో ఆదివారం ఉదయం ఫైనాన్స్ ఏజెంట్లు ఇంటికి వచ్చి ఇన్స్టాల్మెంట్ మీరు డబ్బులు కట్టాలని లేనిచో ఇల్లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీనితో తీవ్ర మనస్థాపానికి చెందిన వరలక్ష్మి(35) ఆర్థిక ఇబ్బందులతో తాను కట్టలేకపో తున్నానని అనారోగ్య కారణాలతో చెల్లించలేకపో యానని వచ్చే నెలలో కడతానని చెప్పిన వారు వినలేదని డబ్బులు లేవని చెప్పగా వారు ఎంతకు వినకపోవడంతో డబ్బులు కట్టాల్సిందేనని లేకుంటే ఇల్లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వారి హెచ్చరికలతో తన భార్య వరలక్ష్మి తీవ్ర మనస్థాపానికి గురై తనతో గొడవపడి ఇంట్లో నుంచి చచ్చిపోతానని బెదిరించి వెళ్లిందని ,వెంటనే తాను చుట్టుపక్కల వెతకగా ఎక్కడ కనిపించలేదని చెరువు వైపు వెళ్లిందని కొందరు వ్యక్తులు తనకు తెలుపగా తాను తన తమ్ముడు కలిసి చెరుకట వద్దకు వెళ్లగా చెరువులో అప్పటికే పడి ఉందని తెలిపారు. వెంటనే ఆమెను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాగా డాక్టర్లు చూసి చనిపోయిందని చెప్పారని భర్త కృష్ణ తెలిపారు. తన భార్య చావుకు కారణమైన మైక్రో ఫైనాన్స్ వేధింపుల నుండి తనకు రక్షణ కల్పించాలని తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరలక్ష్మికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్సై శివానందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా రోడ్డుపై గుంతలు

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**ప్రమాదాలు జరిగేవరకు ఎదురుచూపులు**



**జహీరాబాద్ టౌన్, నవంబర్ 23 జనం సాక్షి)**
పట్టణంలోని పాస్తాపూర్ కమాన్ వద్ద మరియు పాస్తాపూర్ -ఝరాసంగం వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత ఆరునెలల నుండి ఈ దారిలో గుంతలు ఏర్పడి ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికా రులు మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టణం లోని అనేక వీధులలో,కాలనీలలో రోడ్లులేక ప్రజలు అవస్థలు పడుతున్న రోడ్లు వేయడంలేదు కనీసం ఇలాంటి చిన్న చిన్న గుంతలు కూడా మూయలేకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాస్తాపూర్ -ఝరాసంగం వెళ్లే దారి ఎక్కువ రద్దీ కావడం,ఆ దారిలో ఇలాంటి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. అధిక వేగంతో వచ్చే ద్విచక్రవాహన దారులు గుంతను పసిగట్టలేక ప్రమాదానికి గురిఅవుతున్నారు. గుంత పెద్దగా ఉండడంతో ఒకే వైపు నుండి వాహనాలు వెళ్లడం వల్ల వచ్చేపోయే వాహనాలు ఎదురెదురుగా కావడంతో ప్రమాదాలతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి గుంతలు ఎక్కడ వున్న పూడ్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఫేక్ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలపై ప్రజలు జాగ్రత్త

**- జిల్లా డి. వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 23(జనం సాక్షి):** రోజురోజుకీ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఎస్పీ మాట్లాడుతూ చిన్న పొరపాట్లు కూడా పెద్ద ఆర్థిక నష్టాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్లైన్ ట్రేడింగ్, బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా మోసపోతున్న మూడు ప్రధాన రకాల సైబర్ నేరాలపై జాగ్రత్తలు



సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజల డబ్బును దోచుకునే నకిలీ ట్రేడింగ్ యాప్లు, వెబ్సైట్లు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రముఖ కంపెనీ పేరుతో నకిలీ ఐపివో లను చూపించి పెట్టుబడులు దోచుకునే మోసపూరిత పద్ధతులు పెరుగుతున్నాయని చెప్పారు. ఆన్లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరిట మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడిగా అడిగి, అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి తరువాత భారీ మొత్తాలు వసూలు చేసే మోసాలు విస్తరిస్తున్నాయని వివరించారు. ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండేందుకు కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. గుర్తు తెలియని లింకులు లేదా యాప్లను డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. బ్యాంక్ ఓటీపీ లు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, నమ్మదగని ఆఫర్లు, ఆకర్షణీయమైన ఉద్యోగ ప్రకటనలను నమ్మవద్దన్నారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలన్నారు.

# హుస్నాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**హుస్నాబాద్, నవంబర్ 23, జనం సాక్షి:** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు బొట్టు పెట్టి సారెలను అందించగా, 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, ఆర్డీవో రామ్మూర్తి సహా పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆడబిడ్డలకు సారేలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు రాలేదని, ప్రస్తుతం నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్, సెరికల్చర్, హార్టికల్చర్ రంగాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ మండల మహిళా సంఘాల వడ్డీ 60 లక్షలు ప్రభుత్వం చెల్లించిందని, బ్యాంకులు మహిళా సంఘాలకు లోన్లు ఇస్తున్నాయని తెలిపారు. సిద్దిపేట మెడికల్ కాలేజీ ద్వారా ఏడు మండలాల్లో మెడికల్ క్యాంపులు, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు జరుపుతున్నామని వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేశామని, విద్యార్థులకు యూనిఫారం క్రమశిక్షణను పెంచుతుందని, మహిళా సంఘాలకు ఈ చీరలు ఐక్యతకు ఉపయోగపడతాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై సుప్రీం కోర్టు తీర్పు తమ పక్షాన రావడంతో కాలువల తవ్వకానికి భూములు కొంత అవసరం అవుతుందనీ, అందరూ సహకరించాలని కోరారు. త్వరలోనే కాలువల తవ్వకం ప్రారంభించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. జనగాం, అక్కన్నపేట, హనుమకొండ, సిద్దిపేటలకు రోడ్లు, 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇంటింట సర్వేలో చేసిన అధ్యయనంలో భూములు, డబ్బులు, కులం కాదని, ఉన్నత విద్యతోనే కుటుంబాలు ఎదుగుతున్నాయని గుర్తిం చామని, పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మహిళలకు సూచించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, మరొసారి 3500 ఇళ్లు రానున్నాయని పేర్కొన్నారు. సమైక్యలకు భవనాల కోసం స్థలాలు ఉంటే నిధులు కేటాయిస్తామని, హుస్నాబాద్‌లో స్థూపం పక్కనే 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్‌ను హైదరాబాద్ శిల్పారామంలా ఏర్పాటు చేసి అన్ని రకాల వస్తువులను అమ్ముకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళకు ప్రభుత్వం సారేలు పంపుతుందని, మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సారే ఇవ్వాలని, ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సోదరుడిలా ఎప్పుడూ అండగా ఉంటానని, భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆకాంక్షించారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే

**జడ్చర్ల, నవంబర్ 23 (జనంసాక్షి):** పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీశ్వర చారి నూతన గృహప్రవేశ వేడుకకు ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర చారి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జగదీశ్వర చారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, నాయకులు బుక్క వెంకటేశం, ఎంఎ మాలిక్ షాకీర్, నిత్యానందం, అశోక్ యాదవ్, గుండు చంద్రమౌళి, కాశీ విశ్వనాథ్, రఘు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికసహాయం

**వెల్దండ నవంబర్ 23 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకటమ్మ లింగారెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ అలీ సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు సోమయ్య కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పోతే పల్లి మాజీ సర్పంచ్ వెంకటమ్మ లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ అలీ అందజేశారు. అల్లం తోటబాయి తండా మాజీ సర్పంచ్ కుమార్ జోగు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏసీపీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 23 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన సెంట్రింగ్ మెస్త్రీ ముచ్చాల శ్రీనివాస్ అనే దళితుడిపై గాగిల్లాపూర్ గ్రామం పైసగూడెం కు చెందిన పైస శ్రీనివాస్ అనే వ్యక్తి అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి కులం పేరుతో దూషించాడని అట్టి విషయమై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం చేర్యాల మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఏసీపీ సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య, రాష్ట్ర నాయకులు గడిపే బాల నర్సయ్య, డివిజన్ ఇంచార్జ్ సనవాల ప్రసాద్,నాయకులు జంగిటి బిక్షపతి, బండ అయిలయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బాధితుడు ముచ్చాల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బైకు టిప్పర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 23 :** బైకు లారీ ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ముస్త్యాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం మర్మాముల గ్రామానికి చెందిన వ్యక్తి సలాఖ్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ లారి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్న స్థానికులు మీస రవితేజ వెంటనే స్పందించి అంబులెన్స్ సహాయంతో స్థానిక చేర్యాల ఆసుపత్రికి తరలించారు.

# కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి, నవంబర్ 23(జనం సాక్షి)**

కేంద్ర ప్రభుత్వం కార్మికుల తీవ్రంగా నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లతో 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు ఈ చట్టాలు కొంతమేర కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని అన్నారు.అనేక పరిమితులు ఉన్నప్పటికీ, వేతనాలు, పనిగంటలు, సామాజిక, పారిశ్రామిక భద్రత, తనిఖీ –సమ్మతి యంత్రాంగాలు, సమిష్టి బేరసారాలు వంటివి అమల్లో ఉండేవని అన్నారు.వీటిని కార్మి కులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులుగా కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కలను కలరస్తాయని అన్నారు.పెట్టుబడి దారులకు,యజమానులకు, అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు.ఈ కార్మిక చట్టాలతో ఉపాధి, పెట్టుబడులు పెరుగు తాయని ప్రభుత్వం చేస్తున్న వాదన పూర్తిగా నిరాధారం అన్నారు.పెట్టుబడి దారులను రక్షించడం కోసం కార్మికులకు భద్రత లేకుండా వుండేలా ఈ కోడ్లు రూపొందించారని అన్నారు.కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును లాక్కోవాలని, అలాగే కార్మికులు సామూహికంగా చేసే ఏ చర్యనైనా నేరపూరితం చేయాలని ఆ కోడ్లు కోరుతున్నాయి. వీటి ద్వారా ప్రభుత్వం, పాలనా యంత్రా ంగం కార్మికుల హక్కులను కాలరాస్తాయి” అని అన్నారు. కార్మికులతో నిజాయితీగా సంప్రదింపులు జరపకుండా ఈ కోడ్లను అమలు చేయడంలో ప్రజాస్వామ్య, ఫెడరల్ నిబంధనలను దారుణంగా ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండించారు . లేబర్ కోడ్లకు చేసిన అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వం చాలా దురుసుగా తిరస్కరించిందని తెలిపారు.ఈ లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని అన్నారు.కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు సమైక్య పోరాటాలను నిర్మించాలని అన్ని కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేశారు.



# అంగరంగ వైభవంగా అమ్మ వారి వార్షికోత్సవం



**నిజాంపేట్ నవంబర్ 23 (జనం సాక్షి)**
సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని గిరిజనలు అనుసరిస్తున్నారు నిత్యం ధర్మక కార్యక్రమాలతో సన్మార్గం క్రమశిక్షణ వైపు నడుచుకుంటున్నారు నిజాంపేట్ మండలం బల్కం చేల్కా తండాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది ఈనెల 23న తండాలో శ్రీ విశ్వపాలని జ్వాలాముఖి భవాని సమేత సేవాలాల్ మహారాజ్ మహా మందిరం 13వ వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ ఇరాక్ పల్లి పీఠాధిపతి దేవిదాస్ మహారాజ్ పాల్గొన్నారు వారికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మందిరం ధర్మకర్త మూడ్ కిషన్ సింగ్ లలితా భాయ్ దంపతుల ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు వైభవంగా జరుగునున్నాయి ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం శివ పార్వతి కళ్యాణం లలిత సహస్రనామ కుంకుమార్చన బోనాల ఊరేగింపు మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భక్తులు ప్రాణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దుఅండగా ఉంటా

**- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



**చిన్నశంకరంపేట నవంబర్ 23(జనం సాక్షి)**
మండలంలోని సంగాయిపల్లి మాజీ సర్పంచ్ తోట సత్యమ్మ, వెంకట్రావుపల్లి గ్రామ అధ్యక్షుడు సత్యం సహోదరుడు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వారి వారి కుటుంబాన్ని కుటుంబ సభ్యులను పరామర్శిoచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, మండల సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్ గౌడ్, తాజా మాజీ వైస్ ఎంపీపీ సత్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు పూలపల్లి యాదగిరి యాదవ్, మంచాల లక్ష్మణ్, లక్ష్మీ పతి, సాయం పోచయ్య, మండల నాయకులు గోండ స్వామి, బండారి స్వామి, గూగులోత్ సుధాకర్ నాయక్, ఏమా చంద్రం, ఏమా వెంకటేష్, బైండ్ల రాజ్ కుమార్, ఇమ్మడి నరేష్ , అత్తెలి నాగరాజు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం





**వెల్దండ నవంబర్ 23 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అలీ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులను మాజీ జెడ్పిటిసి వావిళ్ళ వెంకటమ్మ ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మురికి నీరు పోవడానికి కాలువల సరిగ్గా లేక అవస్థలు పడుతూ కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అండర్ డ్రైనేజీకి రూ.5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని మాజీ ఉపసర్పంచ్ అలీ తెలిపారు. అలాగే లింగారెడ్డి పల్లి నుండి జూపల్లి రోడ్డుకు రూ.3 లక్షల 60 వేల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆలీ, కాడురామ్ నాయక్, షాబుద్దీన్, ప్రదీప్, కొప్పు రాణి, జోగు లింగమయ్య, రత్నమయ్య, నందయ్య, రాజేష్, అల్లాజి ,శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా దుప్పట్ల పంపిణీ





**– ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల వెంకటేష్**

**వెల్దండ నవంబర్ 23 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధులకు, రోగులకు, మహిళలందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ పుట్ట.రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, నాగులు నాయక్, మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తెలంగాణ ఉద్యమకారుడు జోగయ్య, పోలే అశోక్, మాజీ ఎంపిటిసి హన్మంత్, రాత్లావత్ హనుమంత్, పూరి రమేష్, జంగిలి ప్రసాద్, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు వన భోజనం



**చారకొండ నవంబర్ 23 (జనంసాక్షి)**
మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఆదివారం నాడు సంక్షేమ అధికారి బాలరాజు విద్యార్థులకు మన భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి బాలరాజు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదా యాలను, భారతీయ విలువలను వివరించేందుకుగాను విద్యార్థులకు వనభోజనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఆటవిద్యార్థులు ఆట పాటలతో సరదాగా గడిపారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు స్నేహభావంతో పాటు సరదాగా గడిపేందుకు వన భోజనం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో నవంబర్23 జనంసాక్షి**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి మున్సిపాలిటీ మెట్టుపల్లి శ్రీరంగం దస్తమ్మ, చంద్రయ్య కుమారుడు,వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయిలో నిర్వహించిన నాయకంటి నరసింహశర్మ, సరోజ పుత్రిక డాక్టర్ పరిమళ వివాహానికి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం హిందూ గార్డెన్లో నిర్వహించిన మాధవరావుపల్లి వసంత, శ్రీనివాసులు,కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎంబి గార్డెన్స్ లో నిర్వహించిన శాంతమ్మ శివయ్య కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని వాగ్దేవి కళాశాల లో నిర్వహించిన ఆర్తి రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కొత్త దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ కుమార్తె నూతన గృహప్రవేశానికి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. సత్యనారాయణ స్వామి తీర్థ ప్రసాదలను స్వీకరించి సొంత ఇంటి కల నెరవేర్చుకున్న దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# సత్య సాయి శత జయంతి వేడుకల్లో జిల్లా ఎస్పీ






**గద్వాల నడిగడ్డ,నవంబర్ 23 (జనం సాక్షి)**
ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, సేవా తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదినోత్సవం సందర్భంగా, వేడుకను జోగులాంబ గద్వాల జిల్లాలో పోలీస్ కార్యాల యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొని బాబా బోధనలను స్మరించారు. ఈ సందర్భంగా సత్య సాయి బాబా జన్మదినం అంటే కేవలం పుట్టిన రోజు కాదు, మనం చేసే సేవ, ప్రేమ, సత్యం,నీతి, శాంతి,అహింస వంటి విలువలను జీవనంలో అమలు చేసే అవకాశ దినం అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ సత్య సాయి బాబా సేవామార్గం మనందరికీ ఆదర్శం. సమాజ భద్రత కోసం పనిచేసే పోలీసు సిబ్బంది సేవలో నిస్వార్థత, క్రమశిక్షణ, సహనం పాటించడంలో బాబా బోధనలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి అని అన్నారు.సత్య సాయి బాబా అందించిన సందేశాలలో "ప్రేమే నా రూపం సేవే నా ధర్మం అన్న మాటలు ప్రతి ఒక్కరి జీవితంలో అనుసరణీయమని పేర్కొన్నారు. అనాథలకు సేవ, పేదలకు సహాయం, విద్య,ఆరోగ్య రంగాల్లో బాబా చేస్తున్న సేవలను ఎస్పీ, సిబ్బంది స్మరించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఐలు విజయభాస్కర్, ట్రాఫిక్ వింగ్ బాలచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు

---

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు.. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**చారకొండ,నవంబర్ 23 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఇందిరమ్మ చీరలను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందజేసిందని అన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదటినుండి చెప్పినట్లుగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటు రాష్ట్రం,దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు,క్లాస్ మెంట్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని,మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి అనే ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వం పథకంలో వారిని భాగస్వామ్యలను చేస్తుందని వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన,మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని,కొనుగోలు కేంద్రాలు,ఇతర వ్యాపారలకు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ఉమా,ఎంపీడీవో శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్,మండలాధ్యక్షుడు జన్మకింది బాలలం గౌడ్,యూత్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్,ఎన్ ఎస్ యు ఐ గోరేటి శివ డైరెక్టర్ కుమ్మరి జగన్,కల్లు సురేందర్ రెడ్డి,శిరసనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,గజ్జ కొండలయ్య,కేశమోని శంకరయ్య,గుండె శివ,సహదేవ్, మహేందర్,జెసిబి వెంకటయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్,కందికంటి శ్రీను,గోపి నాయక్, మాధవరెడ్డి,నిజాం,జగన్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

**ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా**

# పౌరహక్కుల పురుషోత్తం 25వ వర్ధంతి సభ





**గద్వాల నడిగడ్డ, నవంబర్ 23 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో ఆదివారం పౌర హక్కుల సంఘం పురుషోత్తం యువజన సంఘం, బంధుమిత్రులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 20 వర్ధంతి పురుషోత్తం స్తూపం వద్ద సభ జరిగింది. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ పురుషోత్తం విద్యార్థి దశనుంటే పోరాటాలు ప్రారంభించి, ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ,ఆదర్శ యువజన సంఘాలను ఏర్పాటు చేసి గ్రామ యువకులను చైతన్యం చేస్తూ, దళితుల రెండు గ్లాసుల విధానానికి వ్యతిరేకంగా, ఏల్కూర్‌లో పెత్తందారులకు వ్యతిరేకంగా మల్లెం దొడ్డిలో పూర్వ కృష్ణ హత్యకు వ్యతిరేకంగా సభలో నిర్వహించి పెత్తందారులకు సవాలు విసిరిన వ్యక్తి పురుషోత్తం పనిచేస్తూ పత్రికా విలేకరిగా, న్యాయవాదిగా ,పౌర హక్కుల ఉద్యమ నాయకుడిగా అవిరామమైన పోరాటం చేసిన పురుషోత్తం ఎన్కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్యాలే అని హైకోర్టులో కేసులు వేసి శవాల కూడా హక్కులు వాళ్ల కుటుంబాలకు అప్పగించాలని పోరాటం చేసేవారనీ, ప్రతి సంవత్సరంలో ఉండే సమస్యపై చర్చిస్తూ సంస్మరణ సభలు జరిపే సాంప్రదాయం ప్రకారం గత సంవత్సరం పెద్ద ధన్వాడ విత్తనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పెద్ద సభ నిర్వహించడం జరిగిందనీ, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరట ఎన్కౌంటర్లలో ఆదివాసీలను, ఉద్యమకారులను, హతమార్చడాన్ని వ్యతిరేకిస్తూ సభ నిర్వహించడం జరిగిందనీ, ఈ సభలో వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు యువకులు సందేశాలు ఇవ్వడం జరిగిందనీ, అలాగే పురుషోత్తం స్మారకంగా గ్రామంలో జామ మొక్కలను పంపిణీ చేయడం జరిగిందనీ వక్తలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు ఎండి సుభాన్, విజయభాస్కర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, పి. నాగరాజు, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .గోపాల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనే యులు, రాజు, కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరం జడ్జ్ కిషోర్ కుమార్, గ్రామ పౌరులు రామన్ గౌడ్, రవీంద్ర, ఫిలిప్పి, ఎం. మహేష్ మాట్లాడారు. అలాగే పురుషోత్తం సహచరి చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి.జ్యోతి వారి కూతురు హైకోర్టు అడ్వకేట్ స్వేచ్ఛ, సత్యాన్న పాల్గొన్నారు.

---



# మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులను పరామర్శించిన రావుల

**వనపర్తి బ్యూరో నవంబర్23 జనంసాక్షి**
పెబ్బేరు మండలం యాపర్ల గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ రామకృష్ణా రెడ్డి నాకు ఆప్తుడని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.రావుల వెంట వనం.రాములు, కర్రీస్వామి, ఎద్దుల.సాయికుమార్,రాజశేఖర్, దిలీప్ రెడ్డి,డాక్టర్.ఆనంద్, అలిపీరు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాలకు డిఎన్ఆర్ ఆర్థిక సహాయం

**ఉర్కొండ నవంబర్ 23, (జనం సాక్షి)**



ఊర్కొండ: మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పులిమామిడి శంకరయ్య, ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన బొగ్గు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి 5000 చొప్పున పదివేల రూపాయలు ,వీరెడ్డి వెంకట్ రెడ్డి 2000 మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గోపాల్, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, ఆరిఫ్, రవి వాల్మీకి, కాశయ్య, నరసింహ్మా, నిరంజన్, విజయ్ కుమార్, శేఖర్ రెడ్డి, యాదయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తిలో .. ప్రముఖ పాత్ర

**పాపన్నపేట, నవంబర్ 23 (జనంసాక్షి) :** యువతలో క్రమశిక్షణ,దేశభక్తి పెంపొందించడంలో ఎన్.సి.సి ప్రముఖ పాత్ర పోషిస్తుందని పాపన్నపేట ఎన్.సి.సి అధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పాపన్నపేట జడ్పీ పాఠశాల ప్రాంగణంలో ఎన్.సి.సి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా క్యాడేట్లతో మార్చ్ ఫాస్ట్ తో పాటు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ .. 20 లక్షల మంది క్యాండెట్లతో ఎన్.సి.సి ప్రపంచం లోనే అతిపెద్ద యూనిఫామ్ సమస్తగా ఎదిగిందని వెల్లడించారు. 1948 లో అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఢిల్లీలో ఎన్.సి.సి. యూనిట్ ప్రారంభించి ఈ సమావేశానికి అధ్యక్షత వహించినందున ప్రతి నవంబర్ నెల చివరి ఆదివారం ఈ డే ను జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.





# హుస్నాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

## అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, నవంబర్ 23, జనం సాక్షి:** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు బొట్టు పెట్టి సారేలను అందించగా, 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, ఆర్డీవో రామ్మూర్తి సహా పలువురు నేతలు మరియు అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆడబిడ్డలకు సారేలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు రాలేదని, ప్రస్తుతం నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్, సేరికల్చర్, హార్టికల్చర్ రంగాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ మండల మహిళా సంఘాల వడ్డీ 60 లక్షలు ప్రభుత్వం చెల్లించిందని, బ్యాంకులు మహిళా సంఘాలకు లోన్లు ఇస్తున్నాయని తెలిపారు. సిద్దిపేట మెడికల్ కాలేజీ ద్వారా ఏడు మండలాల్లో మెడికల్ క్యాంపులు, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు జరుపుతున్నామని వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేశామని, విద్యార్థులకు యూనిఫారం క్రమశిక్షణను పెంచుతుందని, మహిళా సంఘాలకు ఈ చీరలు ఐక్యతకు ఉపయోగపడతాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై సుప్రీం కోర్టు తీర్పు తమ పక్షాన రావడంతో కాలువల తవ్వకానికి భూములు కొంత అవసరం అవుతుందనీ, అందరూ సహకరించాలని కోరారు. త్వరలోనే కాలువల తవ్వకం ప్రారంభించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. జనగాం, అక్కన్నపేట, హనుమకొండ, సిద్దిపేటలకు రోడ్లు, 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇంటింట సర్వేలో చేసిన అధ్యయనంలో భూములు, డబ్బులు, కులం కాదని, ఉన్నత విద్యతోనే కుటుంబాలు ఎదుగుతున్నాయని గుర్తించామని, పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మహిళలకు సూచించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, మరొసారి 3500 ఇళ్లు రానున్నాయని పేర్కొన్నారు. సమైక్యలకు భవనాల కోసం స్థలాలు ఉంటే నిధులు కేటాయిస్తామని, హుస్నాబాద్‌లో స్థూపం పక్కనే 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్‌ను హైదరాబాద్ శిల్పారామంలా ఏర్పాటు చేసి అన్ని రకాల వస్తువులను అమ్ముకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళకు ప్రభుత్వం సారేలు పంపుతుందని, మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సారే ఇవ్వాలని, ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సోదరుడిలా ఎప్పుడూ అండగా ఉంటానని, భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆకాంక్షించారు.



# సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

**మల్దకల్ మండలం సర్పంచుల రిజర్వేషన్లు**

**మల్దకల్ నవంబర్ 23 (జనంసాక్షి)**

మల్దకల్ మండలంలోని 25 గ్రామపంచాయతీల సర్పంచులు రిజర్వేషన్లను ప్రకటించారు. పెద్దతండా ఎస్టీ జనరల్, అడవిరావులచెరువు ఎస్సీ జనరల్, మద్దెల బండ ఎస్సీ జనరల్, పాల్వాయి ఎస్సీ మహిళ,ఏల్కూరు ఎస్సీ జనరల్, విఠలాపురం ఎస్సీ మహిళా,చర్లగార్లపాడు బీసీ జనరల్,దాసరపల్లి బీసీ జనరల్, మల్దకల్ బీసీ మహిళ, మల్లందొడ్డి బీసీ మహిళ, మేకలసొంపల్లి బీసీ జనరల్, పావనంపల్లి బీసీ జనరల్ తాటికుంట బీసీ మహిళ అమరవాయి జనరల్ బిజ్వారం జనరల్ మహిళ ల,కుర్తిరావులచెరువు జనరల్, మంగంపేట జనరల్,నాగర్ దొడ్డి జనరల్, నీలిపల్లిజనరల్ మహిళ,శేషంపల్లి జనరల్ మహిళ,ఉలిగేపల్లి జనరల్ మహిళ,పెద్దొడ్డి జనరల్, పెద్దపల్లి జనరల్ మహిళ,సద్ద లోనిపల్లి జనరల్, నేతువానీపల్లి జనరల్ మహిళ రిజర్వేషన్లను ఆదివారం అధికారులు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించినట్లు తెలిసింది.

**సర్పంచ్ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి**

**అభ్యర్థుల ఎంపికపై పార్టీల కసరత్తు**

**సంగారెడ్డి, నవంబర్ 23 (జనం సాక్షి)**

మునిపల్లి మండల సర్పంచ్ రిజర్వేషన్లు అల్లాపూర్ జనరల్, అంతారం ఎస్సీ మహిళా, కళ్ళపల్లి బేలూరు బీసీ మహిళ , బుసరెడ్డిపల్లి జనరల్ మహిళ , బోడపల్లి జనరల్, బొడిశెట్టిపల్లి జనరల్ మహిళ , బుదేరా బిసి జనరల్, చీలపల్లి బీసీ మహిళ , పిల్లోడి (లోని కుర్దు) ఎస్సీ మహిళ , చిన్న చెల్మెడ బీసీ మహిళ , గార్లపల్లి జనరల్, గొర్రె గట్టు జనరల్ మహిళ, హైద్లా పూర్ ఎస్సీ జనరల్, ఇబ్రహీంపూర్ జనరల్, కంకోల్ జనరల్ మహిళ, ఖమ్మం పల్లి జనరల్, లింగంపల్లి బీసీ జనరల్ , మక్త క్యాసారం బీసీ మహిళ, మల్లారెడ్డి పేట్ బీసీ జనరల్ , మల్లికార్జున పల్లి ఎస్సీ జనరల్ , మన్ సాన్ పల్లి జనరల్, మేళా సంఘం జనరల్ మహి ళ, మొక్కుంపల్లి ఎస్సీ మహిళా, మునిపల్లి జనరల్ మహిళ , పెద్దచెల్మెడ జనరల్ మహిళ , పెద్ద గోపులారం జనరల్, లోని క లాన్ జనరల్, పోల్కంపల్లి జనరల్, తాటిపల్లి ఎస్సీ జనరల్, తక్కడపల్లి ఎస్సీ జనరల్,

**వట్టిపల్లి మండల రిజర్వేషన్లు...**

బూత్కూర్ ఎస్సీ జనరల్, బిజిలిపూర్ బీసీ మహిళ, దరఖాస్తుపల్లి జనరల్ మహిళ, దేవునూర్ బీసీ జనరల్, గొర్రెకల్ బీసీ జనరల్, గౌతపూర్ ఎస్సీ మహిళా, కేరూర్ జనరల్, ఖాద్రాబాద్ ఎస్సీ మహిళా, మారవెల్లి జనరల్, మేడికొంద జనరల్, నాగులపల్లి బీసీ మహిళ ,నిర్జిపల ఎస్సీ జనరల్ , పాలడుగు జనరల్ మహిళ, పాల్వట్ల జనరల్ మహిళ, సాయిపేట్ జనరల్ మహిళ, షహీద్ నగర్ బీసీ జనరల్, ఉస రిక పల్లి జనరల్, వాట్పల్లి ఎస్సీ జనరల్, లఖ్యానాయక్ తండా ఎస్టీ జనరల్ , మంచిర్యాల తండా ఎస్టి మహిళ.

**కొండాపూర్ మండలం రిజర్వేషన్లు..**

గర్మాపూర్ జనరల్, తెర్పొల్ జనరల్, కొండాపూర్ బీసీ మహిళ, సిహెచ్ కోనాపూర్ బీసీ మహిళ, మల్కాపూర్ ఎస్సీ జనరల్ మారేపల్లి ఎస్సీ మహిళా గొల్లపల్లి బీసీ జనరల్ ,తొగర్ పల్లి బీసీ మహిళ, అనంతసాగర్ ఎస్సీ జనరల్, గారకుర్తి బీసీ జనరల్, మునిదేవునిపల్లి ఎస్సీ జనరల్, మల్లేపల్లి బీసీ జనరల్, మొహమ్మదపూర్ జనరల్, గుంతపల్లి జనరల్, మన్ సాన్ పల్లి జనరల్, గంగారాం జనరల్ మహిళ, గొపులారం జనరల్ మహిళ, హరిదస్పూర్ ఎస్టీ జనరల్ , సైదాపూర్ జనరల్ మహిళ , శివన్నగూడెం జనరల్, అలియాబాద్ ఎస్సీ మహిళా ,మాచెపల్లి జనరల్ మహిళ , దొబ్బకుంట ఎస్టీ మహిళ, తమ్మాలిబల్ తండా ఎస్టీ జనరల్.

**న్యాల్కల్ మండల రిజర్వేషన్లు...**

జనరల్ మహిళలు.. అమీరాబాద్, అత్నూర్, డప్పుర్, గణేష్పూర్, మరియం పూర్, మల్గి, మామిడిగి, మెటల్ కుంట, వడ్డీ జీపీలను ఖరారు చేశారు. బీసీ మహిళలుగా.. ముంగి, ముర్తుజాపూర్, రేజింతల్, టేకూర్. జనరల్ గా.. బసంతపూర్, గుంజేటి, ఇబ్రహీంపూర్, కాకిజన వాడ, ఖలీల్ పూర్, చీకుర్తి, న్యామతాబాద్, రాజోళ, రుక్మాపూర్, శంశల్లాపూర్. ఎస్సీ మహిళలుగా.. న్యాల్ కల్, హుస్సేన్ నగర్, మిర్జాపూర్ (ఎన్), రత్నాపూర్, తాటిపల్లి. ఎస్సీ జనరల్ గా.. కల్బేమల్, హుస్సెల్లి, హుమ్నాపూర్, గంగువార్, చెనిగేపల్లి. బీసీ జనరల్ గా.. మిర్జాపూర్ (బి), రామతీర్థం చాల్కి, హద్నూర్, రాఘవపూర్ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

**కంది మండలం...**

కంది మండల ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలోని 212 వార్డులకు గాను, 87 వార్డులను మహిళలకు కేటాయించడం జరిగింది. ఎస్.టి వార్డులు మొత్తం 33.. అందులో జనరల్ 19, మహిళలకు 14, ఎస్సీలకు కేటాయించిన మొత్తం వార్డులు 37 కాగా అందులో 25 జనరల్, 12 మహిళలకు కేటాయింపు జరిగింది. బీసీలకు కేటాయించిన మొత్తం వార్డులు 48 కాగా అందులో 28 జనరల్, 19 మహిళలకు కేటాయించారు. జనరల్ కోటాలో మొత్తం 98 కాగా అందులో 52 జనరల్, 42 మహిళలకు కేటాయించారు.


**కొల్చారం మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు**

**మెదక్, నవంబర్ 23 (జనం సాక్షి):**

కొల్చారం మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఆదివారం నరసాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మహిపాల్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సు మేరకు 50 శాతం కు మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేశారు. అన్ రిజర్వ్ జనరల్ కేటగిరీలో అప్పాజీపల్లి, చిన్న ఘనపూర్, పైతర, తుక్కాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలు కేటాయించారు. అన్ రిజర్వ్ మహిళ కేటగిరీలో రంగంపేట, కిష్టాపూర్, కోనాపూర్, వెంకటాపూర్, ఏటిగడ్డ మందాపూర్ గ్రామపంచాయతీలకు కేటాయించారు. బిసి జనరల్ కేటగిరీలో కొల్చారం పోతంశెట్టిపల్లి రాంపూర్ గ్రామ పంచాయతీలు, బీసీ మహిళ కేటగిరిలో ఎనగండ్ల, అంసన్పల్లి గ్రామ పంచాయతీలు, ఎస్సీ జనరల్ కేటగిరిలో కొంగోడు, వరిగుంతం గ్రామ పంచాయ తీలు, ఎస్సీ మహిళ కేటగిరిలో సంగాయపేట గ్రామపంచాయతీ, ఎస్టి జనరల్ కేటగిరీలో వస్త్రం తండా, నాయిని జలాల్పూర్ గ్రామపంచాయతీలు, ఎస్ టి మహిళ కేటగిరిలో సీతారాం తండా గ్రామపంచాయతీ లకు రిజర్వేషన్లు లాటరీ పద్ధతిలో ఖరారు అయినట్లు కొల్చారం ఎంపీడీవో కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది.

**చేర్యాల మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 23 :** చేర్యాల మండల వ్యాప్తంగా సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఆకునూరు జనరల్, ముస్త్యాల బీసీ మహిళ, చుంచనకోట ఎస్సీ జనరల్, కొత్త దొమ్మట ఎస్సీ మహిళ, దొమ్మాట ఎస్సీ మహిళ, శభాష్ గూడెం బీసీ జనరల్, రాంపూర్ బీసీ జనరల్, గుర్జకుంట బీసీ జనరల్, చిట్యాల బీసీ మహిళ, కడవేరుగు జనరల్, దానంపల్లి జనరల్, కాశగుడిసెలు జనరల్ మహిళ, నాగపురి జనరల్ మహిళ, పెద్దరాజుపేట జనరల్ మహిళ, పోతిరెడ్డిపల్లి జనరల్, తాడూరు జనరల్, వేచరేణి జనరల్ మహిళ, వీరన్నపేట జనరల్ మహిళ, అర్జున్ పట్ల ఎస్సీ జనరల్, కమలాయపల్లి బీసీ మహిళ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఎంపీడీవో, అఖిలపక్ష పార్టీల నాయకుల



సమక్షంలో సిద్దిపేట ఆర్డీవో అధ్యక్షతన ఆదివారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు.

**డ్రా" పద్ధతిన వార్డుల భారీగా రిజర్వేషన్ల ఖరారు**



**న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి) :** జిల్లా ఎన్నికల ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఆదివారం వార్డుల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు మండల ఎన్నికల అధికారి, ఎంపీడీఓ షగుప్త ఇఫత్ మండలంలోని గుర్తింపు పొందిన అధికార, విపక్ష పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీల గాను 332 వార్డులను రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు "డ్రా" పద్ధతిన ఖరారు చేశారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, భాజపా, వామపక్ష పార్టీ ముఖ్య శ్రేణులతో సమావేశమై వార్డుల వారీగా "డ్రా" పద్ధతిన రిజర్వేషన్లు ఖరారు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ ఎన్నికల మహిళా స్థానాల రిజర్వేషన్లు ఖరారు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 23 (జనం సాక్షి)**

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఆయా మండలాల వారీగా సంబంధిత గ్రామపంచాయతీలకు మహిళ రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు.ఆదివారం గద్వాల ఆర్డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో డిప్ ద్వారా మహిళ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదట 2019లో జరిగిన సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిబంధనల ప్రకారం ప్రస్తుతం జరిగే ఎన్నికలకు ఎస్సీ,ఎస్టీ, బీసీ,జనరల్ స్థానాల్లో మహిళలకు కేటాయించాల్సిన 33% రిజర్వేషన్లను డిప్ విధానంలో ఖరారు చేశామ న్నారు. ఆర్డిఓ అలివేలు,డిపిఓ నాగేంద్రం,ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.